## 353 క్రీస్తుని బోలియుందును

రా – బేహాగ్ (చాయ : ఇదిగో నీతి భాస్కరుండు) తా–ఏక

నేను క్రీస్తు ప్రభుని జేరి – నేను క్రీస్తువాడ నౌదు = నేను క్రీస్తు సొత్తు గాన – నేను నా సమస్తమును – నాథు డేసు కిపుదు యిత్తు ॥నే॥

1. నేను క్రీస్తు ననుభవించి – నేను క్రీస్తు బోలియుందు = నేను నా స్వరూపమందు – నా ప్రభుండు గానుపింప – నేను నేసులో వసింతు ॥నే॥
2. నేను క్రీస్తునందునుండి – నేను క్రీస్తులో బెరుగుదు = నేను క్రీస్తు దారినడచి – నేను క్రీస్తు మనసు నెపుడు – గానుపఱతు నెల్లెడను ॥నే॥
3. నేను క్రీస్తు సేవజేసి – నేను క్రీస్తు సాక్షినౌదు = నేను క్రీస్తు సాధ నంబె – నేను యనుభవించు రక్ష – ణానందంబు జాటెదెపుడు ॥నే॥
4. నేను ప్రాణమైన నిచ్చి – నేను క్రీస్తుకై బ్రతుకుదు = నేను, క్రీస్తు కలిసియున్న – నాశన తనయుని శక్తి – నేలగూలు నద్భుతముగ ॥నే॥

–సి. రవివర్మ

## 354 *Sing them over again to me*

1. దాపుఁజేరుచుఁ బాడుము
జీవపు మాటలన్
మాధుర్యంబగు గానము
మరలఁ బాడుము
జీవమైన పాటన్
త్రోవఁజూపు మాటన్
॥ సుందర మానందముగన్
సొంపుగఁ బాడుము ॥

2. నిత్యజీవము నిచ్చెడు
నిపుణుఁ డేసుఁడు
సత్యప్రేమ నొసంగెడు
సదయుఁ డేసుఁడు
మితిలేని ప్రేమ
మింటికాకర్షించున్.

3. ప్రచురపర్చుఁ డెల్లడన్
ప్రభుని రక్షణన్
దాచఁగూడని సత్యమున్
పూర్ణ క్షమాపణన్
రక్షకుని చెంత
ఆశతోడ రండు

–ఫిలిప్ బ్లిస్

– ఆల్‌ఫ్రెడ్ త్యాగరాజు పామర్



## 355 *Come to the Saviour*

1. యేసుని జేరఁ వేగము రా
మార్గముఁ జూపి వేదములో
దాపున నుండి క్రీస్తు దయన్
రమ్మని పిల్చును.
॥ సంతసంబు సంతసంబు బల్
పాపశుద్ధి మేము పొందఁగా
యేసుని యొద్దనుండ సదా
మోక్ష పథంబున ॥

2. బాలురమైన మమ్మును దా
నెంతటి ప్రేమతోఁ బిలుచున్
యేసుని స్వీకరించుటకై
వత్తుము వేగమే.

3. నా ముద్దు బిడ్డ రమ్మనఁగా
నాతని ప్రేమ కన్పడఁగా
నాయన నేఁడు నిన్పిలువన్
రానని యందువా? ॥

–జి.ఎఫ్. రూట్

అను : జాన్ అబెర్లీ

## 356 క్రైస్తవ సాక్ష్యము

రా – హిందూస్థాని ముఖారి తా–జుల్వ

సాక్ష్య మిచ్చెద – మన స్వామి యేసు దేవుఁ డంచు = సాక్ష్య మనఁగఁ గనిన వినిన – సంగతులను దెల్పుటయే – సాక్ష్య మిచ్చు కొఱకు నన్ను స్వామి రక్షించె నంచు ॥సాక్ష్య॥

1. దిక్కు దెసయు లేని నన్ను – దేవుఁ డెంతో కనికరించి = మక్కువతో నాకు నెట్లు మనశ్శాంతి నిచ్చినాఁడో ॥సాక్ష్య॥
2. పల్లెటూళ్ల జనుల రక్షణ – భారము నాపైని గలదు – పిల్లలకును బెద్దల కును – ప్రేమతో నా స్వానుభవము ॥సాక్ష్య॥
3. బోధ చేయలేను వాద –ములకుఁ బోను నాక దేల = నాథుఁ డేసు ప్రభుని గూర్చి – నాకుఁ దెలిసినంత వరకు ॥సాక్ష్య॥
4. పాపులకును మిత్రుఁ డంచుఁ – బ్రాణ మొసఁగి లేచె నంచుఁ = బాపముల క్షమించు నంచుఁ బ్రభుని విశ్వసించుఁ డంచు ॥సాక్ష్య॥